# పనిచేసే నాయకుడికి అవకాశం ఇవ్వాలి

◆ మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి ◆ మంత్రి సతీమణి వాసంతి, కూతుళ్లు డాక్టర్ ప్రత్యూష, తేజశ్వీని ◆ ఖిల్లాలో విస్తృత ప్రచారం

ఖిల్లాఘణపురం, నవంబర్ 21: పనిచేసే నాయకుడికి మరోసారి అవకాశం ఇచ్చి ఎక్కువ అభివృద్ధిని సాధించుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి, కూతుళ్లు డాక్టర్ ప్రత్యూష, తేజశ్వీని అన్నారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు మండలంలోని గట్టుకాడిపల్లి, మామిడిమాడ, తండాల్లో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా వారికి గ్రామాల్లో మహిళలు బొట్టుపెట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధితో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి చేసిన నాయకుడికి మరోసారి అవకాశం ఇచ్చి మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, సీఎం కేసీఆర్ సహకారంతో మంత్రి నిరంజన్‌రెడ్డి వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించారన్నారు. నియోజకవర్గంలో వైద్యం, విద్య, వ్యవసాయం తదితర అభివృద్ధి పనులు చేపట్టారని, అభివృద్ధి పనులు కళ్లముందే కనిపిస్తున్నాయన్నారు. రైతుల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్, మంత్రి నిరంజన్‌రెడ్డి రైతులకు సాగునీరు, రైతుబంధు, రైతుబీమా, 24గంటల ఉచిత కరెంట్‌ను ఇస్తూ రైతుల పక్షాన నిలిచారన్నారు. అభివృద్ధిని చూసి మంత్రి నిరంజన్‌రెడ్డిని ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తారన్నారు. ప్రతిఒక్కరూ కారుగుర్తుకు ఓటు వేసి మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణనాయక్, జెడ్పీటీసీ సామ్యానాయక్, సర్పంచులు శాంత, గోపాల్‌నాయక్, నాయకులు శ్రీను, రాములు, సత్తిరెడ్డి, రాజు, మున్యానాయక్, గోవింద్, జనార్దన్, నాగులు, శేఖర్, గ్రామాల నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



గట్టుకాడిపల్లిలో ప్రచారంలో పాల్గొన్న సింగిరెడ్డి వాసంతి



గట్టుకాడిపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి కూతురు ప్రత్యూష



గట్టుకాడిపల్లిలో మంత్రి నిరంజన్‌రెడ్డి కూతుళ్లకు బొట్టుపెట్టి స్వాగతిస్తున్న మహిళలు

## మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో
# గెలిపించుకుందాం

◆ మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి



చిన్నమందడిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న సింగిరెడ్డి వాసంతి

పెద్దమందడి, నవంబర్ 21: నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని భారీమెజార్టీతో గెలిపించుకుందామని మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నమందడిలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. ముందుగా ఆమెకు నాయకులు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా మంత్రి నిరంజన్‌రెడ్డి నిరంతరం పని చేసి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. గత ప్రభుత్వాలన్నీ నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసిన 2014లో స్వల్ప మెజార్టీతో ఓటమి చెందిన ప్రణాళికా సంఘం చైర్మన్‌గా పనిచేస్తూ నియోజకవర్గంతో పెద్దమందడి మండలానికి సాగునీరు తీసుకురావడంతో పాటు అభివృద్ధి చేశారన్నారు. ఆయన చేసిన అభివృద్ధిని మెచ్చిన ప్రజలు 2018లో భారీ మెజార్టీతో గెలిపించారని గెలిచిన మరుక్షణం నుంచి నియోజకవర్గం, మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. విద్య, వైద్య, వ్యవసాయం తదితర రంగాలను నియోజకవర్గానికి తీసుకొచ్చి అభివృద్ధి చెందుతున్న జిల్లాల సరసన నిలిపారన్నారు. రానున్న ఎన్నికల్లో అభివృద్ధిని చూసి మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టో వివరాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం

శ్రీరంగాపురం, నవంబర్ 21: మండలంలోని నాగరాలలో బీఆర్‌ఎస్ ప్రచారం జోరుగా సాగుతున్నది. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండల నాయకులు రాధాకృష్ణ మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలను వివరిస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నాగరాలలోని రెండో సెంటర్‌లో గడపగడపకూ తిరుగుతూ తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేసి మంత్రి నిరంజన్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అడిగారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నాగరాలలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

### బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

గోపాల్‌పేట, నవంబర్ 21: గోపాల్‌పేట, రేవల్లి, ఏదుల మండలాల్లో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎంకే సీఆర్‌సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరిస్తూ, ఇంటింటి ప్రచారం చేశారు. అన్నివర్గాల ప్రజలను ఆదుకుంటున్న కేసీఆర్ సర్కార్‌ను మరోమారు అధికారంలోకి తీసుకొచ్చేందుకు కారుగుర్తుపై ఓటు వేసి నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ధర్మా తండాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఉపసర్పంచ్ ముడావత్ రాజేందర్‌నాయక్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ పాత్లావత్ హర్యానాయక్, నాయకులు ఉన్నారు.



గట్టుకాడిపల్లిలో ప్రచారం చేస్తున్న తేజశ్వీని

# అప్పుడెట్లుండే..గిప్పుడెట్లుంది

◆ బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్

వనపర్తి, నవంబర్ 21: నియోజకవర్గంలో అభివృద్ధి అప్పుడెట్ల ఉండేది.. ఈ ఐదేండ్లలో మంత్రి చేసిన అభివృద్ధి గిప్పుడెట్ల ఉందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లాకేంద్రంలోని ఆయా వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ.. అభివృద్ధిపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని 9 వవార్డులో కౌన్సిలర్ బాషానాయక్, పలువురు జిల్లా, పట్టణ, వార్డు నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. అలాగే బ్యాలెట్‌లో వరుస 2నెంబర్ కారుగర్తుకు ఓటు వేసి మంత్రి నిరంజన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గత పాలనలో రైతు కోసం ఎలాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ముఖ్యంగా వ్యవసాయానికి 3గంటల కరెంట్ సరిపోతుందని 10హెచ్‌పీ మోటర్లు బిగించుకోవాలని కాంగ్రెస్ నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి మరోసారి మంత్రి నిరంజన్‌రెడ్డికి అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు పరం జ్యోతి, బండారు కృష్ణ, ప్రేమ్‌నాథ్ రెడ్డి, శ్రీనుసాగర్, డ్యానియేల్, గులాంఖాదర్, నీల స్వామి, కోళ్ల వెంకటేశ్, జోహెబ్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లాకేంద్రంలోని 9వవార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



జిల్లాకేంద్రంలో ప్రచారం చేస్తున్న మహిళలు